Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 328 పేజీలు 8 వెల : 5 గురువారం 28 మే 2026


విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో
## అదనపు పని వేళలు
రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు

2లో..



సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు
# తెలుగుదేశం నాంది

టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే

పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం

దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి

మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం

45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం

మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత

2లో..

" ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు మహానాడు మోడల్ మారింది తప్ప..విధానం మారలే వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు "



మోడీ 12 ఏళ్ల పాలనపై
# పెద్ద ఎత్తున ప్రచారం

జూన్ 5 నుంచి 21 వరకు వివిధ కార్యక్రమాలు

మోడీ నాయకత్వంలో ఆర్థికంగా బలపడ్డ భారత్

జగన్ జనంలో లేకపోవడమే పెద్ద శాపం

మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్

దేశ జీడీపీ గణనీయంగా పెరిగిందని, భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానానికి చేరుకుందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను భాగస్వామ్యం చేస్తామని చెప్పారు.



2లో..

## ప్రధాని మోడీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సీఎం వినతి

పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ: తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసుకున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత ఢిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు.



2లో..

త్వరలో
# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి

జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు

కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు

మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

జీహెచ్‌ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.



2లో..

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు



2లో..

## కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన

అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం

తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్

# కల్లాల వద్ద దైన్యంగా రైతులు



2లో..

పంటల కొనుగోలు లేక దీనావస్థ

వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి

పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

రైతుల ఆగ్రహంలో కాంగ్రెస్
# కొట్టుకుపోతుంది

ధాన్యం సేకరణలో ఎప్పుడూ లేనంత నిర్లక్ష్యం

మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు

2లో..



# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని



పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు.

ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

## సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు
# తెలుగుదేశం నాంది



అమరావతి: విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్‌ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయనమాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలిచిందని అంటూ వివరించారు. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం.

ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి.. నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం. ఇది చూసే నా చిన్నప్పుడు ఇష్టంగా నడిపిన రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా రాష్ట్రానికి వచ్చింది. 1875 ప్రాంతాల్లో మహానాడు హైబ్రిడ్ సమావేశం జరుగుతోంది. ఏ తీర్మానానికి ఎంతమంది ఆమోదం తెలిపారో రియల్ టైంలో వస్తున్నాయి. బెస్ట్ టెక్నాలజీ ప్లస్‌ని ఇక్కడికి తెస్తామని యువతకు విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రైతుల ఆగ్రహంలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది



వనపర్తి: రైతులకు దుర్భర పరిస్థితులు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టుకుపోవడం ఖాయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బుధవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలసి జిల్లాలోని పెద్దమందడి మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమవడం రేవంత్ రెడ్డి చేతగానితనం, నిర్లక్ష్యమేనని ఆరోపించారు. రైతులకు ఉద్దేశపూర్వకంగానే సకాలంలో యూరియా ఇవ్వకుండా, కరెంట్ సరఫరాలో కోతలు పెడుతూ, కొనుగోలులో తీవ్ర జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు విసిగిపోయి తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటే, ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుందని రేవంత్ కుట్ర చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. నాడు కేసీఆర్ పంట చేతికి రాగానే వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తు చేశారు. నేడు రేవంత్ తుగ్లక్ పాలనలో రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తోందని దుయ్యబట్టారు.

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు



వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు

కాళేశ్వరం: కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్ఛరణలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాళేశ్వర క్షేత్రం మార్మోగుతోంది. ఈ నెల 21న ప్రారంభం అయిన పుష్కరాల్లో భక్తులు వివిధ ప్రాంతాల న ఉంచి వచ్చి నదీ స్నానం ఆరిస్తున్నారు. ఈ పుష్కర పుణ్య స్నానాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరై పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించి, పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురిం చి వివరించారు. అలాగే దేవాదాయ కమిషనర్ హనుమంతరావు హాజరై పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పుష్కరాల సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సకల ఐశ్వర్య ప్రాసస్థ్యం దుర్గ సూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. పండితులు వేద మంత్రాల నడుమ హోమ క్రతువులను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. ఆర్టీసీ సంస్థ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్‌ను చూసి మురిసిపో యిన భక్తులు సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. సరస్వతి పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత, శివుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

హైదరాబాద్: రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మే 29 నుంచి జూన్ 3 వరకు అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే మరికొన్ని రోజులు కూడా అదనపు సేవలు కొనసాగించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం, పారదర్శకత పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయాలతో సమన్వయం పెంచి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు (ఓఃూఖ) ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కల్లాల్లో తడిసిన ధాన్యంతో
# రైతుల ఆందోళన



హైదరాబాద్: భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబానగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్టకష్టాలు పడి రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు. పుట్లకొద్దీ పండిస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి నుంచి ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులు భారీగా వీచడంతో చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, చిన్న శంకరంపేట్, రామాయంపేట, చేగుంట తో పాటు పలు మండలాల్లో కల్లాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొని ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొన్నిచోట్ల వడ్ల కుప్పలు ఉండగా మరికొన్ని చోట్ల వరి ధాన్యం బస్తాలో నింపించారు. కాంటజేసిన లారీలు సకాలంలో రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలో నిలువ చేశారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిచిపోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.


## మోడీ 12 ఏళ్ల పాలనపై పెద్ద ఎత్తున ప్రచారం

విజయవాడ: ప్రధాని నరేంద్ర మోదీ దేశ పగ్గాలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా బలపడిందని, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. పేదరిక నిర్మూలన, ఉచిత బియ్యం పంపిణీ, భీమా పథకాలు, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగిందన్నారు.జూన్ 5 నుంచి 21 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా మోదీ పాలనలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. జూన్ 8 నుంచి 14 వరకు కేంద్ర నిధులతో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టులను సందర్శిస్తామని, జూన్ 12 నుంచి 14 వరకు మీడియా సమావేశాల ద్వారా మోదీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలు, సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ హైవేలు, గ్రీన్ కారిడార్లు, రైల్వే అభివృద్ధి పనుల వల్ల ఉద్యోగ అవకాశాలు పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. దేశ జీడీపీ గణనీయంగా పెరిగిందని, భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానానికి చేరుకుందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను భాగస్వామ్యం చేస్తామని చెప్పారు. ప్రపంచ దేశాల్లో భారత్‌కు, ప్రధాని మోదీకి గౌరవం పెరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇకపోతే జనంలో లేకపోవడమే జగన్‌కున్న అసలు సమస్య అని, ఏపీ వ్యాప్తంగా నిరసనలకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపునివ్వడంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసలు జగన్ ఈ నిరసనలు ఎందుకు చేస్తున్నారో ఆయనకైనా స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎలాంటి హామీలనూ అమలు చేయలేదని జగన్ విమర్శిస్తున్నారని, అలా మాట్లాడే ముందు ఆయన క్షేత్రస్థాయి సమాచారాన్ని తెలుసుకోవాలని హితవుపలికారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన సత్యకుమార్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే ప్రతి నెలా ఒకటో తారీఖునే లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకోసం నెలకు దాదాపు 33 వేల కోట్ల రూపాయలను నేరుగా అందిస్తున్నామని తెలిపారు. అలాగే 'అన్నదాత సుఖీభవ' కింద కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ నిధులతో కలిపి రాష్ట్రంలోని రైతులకు నిబంధనల ప్రకారం రూ.20,000లను వారి అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. దీంతో పాటూ 'తల్లికి వందనం' కార్యక్రమం ద్వారా ఏడాదికి పదివేల కోట్ల రూపాయలు లబ్దిదారుల ఖాతాల్లోకి వెళ్తున్నాయని వివరించారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు పథకం ద్వారా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళలందరూ రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా ప్రయాణాలు సాగిస్తున్నారని గుర్తుచేశారు.

# ప్రభుత్వ భూమిపై కూటమినేత కన్ను.....

**జెసిబి లతో చదును... అడ్డుకున్న రెవెన్యూ అధికారులు...**

**ఏర్పేడు ఉత్తేజిత మే 27.**




కూటమి అధికారంలోకి రాగానే కొందరు స్థానిక నాయకులు రెచ్చిపోతున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకునేందుకు బరితెగిస్తున్నారు. తాజాగా తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ఓ కూటమినేత చేసిన ప్రయత్నం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఏర్పేడు మండలం పెనుమల్లం గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం. రావిళ్ళ వారి కండ్రిగ గ్రామ సర్వేనెంబర్ 197/1 లో సుమారు 4.05 ఎకరాల అనాధీనం భూమి ఉంది. ఈ భూమి విలువ మార్కెట్లో కోట్ల రూపాయలు పలుకుతుంది. అయితే ప్రభుత్వ భూమిపై స్థానిక నేత రావిళ్ళ వారి కండ్రిగ బూత్ కమిటీ మెంబర్ కన్నేశారు. అధికార పార్టీ అండదండలు చూసుకుని ఎటువంటి అనుమతులు లేకుండా బుధవారం ఉదయం జెసిబి యంత్రాలతో ఆ అనాధీనం భూమిని చదును చేయడం ప్రారంభించారు.

**రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు:....**

ప్రభుత్వ భూమిలో అక్రమంగా జెసిబి లు పెట్టి చదును చేస్తుండడాన్ని గమనించిన స్థానిక గ్రామస్తులు వెంటనే స్పందించారు. ఈ అక్రమ అక్రమనపై ఏర్పేడు మండల తాసిల్దార్ కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదుతో తక్షణమే స్పందించిన రెవెన్యూ యంత్రాంగం.. స్థానిక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ను ఘటన స్థలానికి పంపించారు. రావిల్ల వారి కండ్రిగ చేరుకున్న విఆర్ఓ.. అక్రమంగా సాగుతున్న భూమి చదును పనులను అక్కడికక్కడే అడ్డుకున్నారు. జెసిబి వాహనాన్ని నిలిపివేయించి అక్కడి నుండి పంపించి వేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**స్థానికుల డిమాండ్...**

అధికార బలం చూసి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకోవాలని చూస్తే ఇలాంటి నాయకులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఈ భూమి చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసి ప్రభుత్వ సూచిక బోర్డులను నాటాలని పెనుమల్లం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తెలుగు తమ్ముళ్ల పసుపు పండుగ...

**శ్రీకాళహస్తిలో వైభవంగా 'మహానాడు--2026' ప్రారంభం... ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, పసుపు జెండాను ఆవిష్కరించిన నాయకులు...**

**శ్రీకాళహస్తి ఉత్తేజిత మే 27.**



'మహానాడు--2026'కు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సర్వం సిద్ధమైంది. మహానాడు కార్యక్రమాల్లో పాల్గొనే ముందు.. ఈరోజు ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని యుగపురుషుడు ఎన్టీఆర్ విగ్రహానికి, ఆ తర్వాత మన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాను. అనంతరం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో మన పసుపు జెండాను ఆవిష్కరించి మహానాడు ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించి, శ్రేణులతో కలిసి డిజిటల్ వేదికల వైపు బయల్దేరాం.మన నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ పండుగలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాను.

# వెంకటగిరి నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్ ను తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

**ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి :జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు**

**తిరుపతి. స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత మే 27 :**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనీ జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు.బుధవారం నెంకటగిరి నియోజక వర్గంలో వెంకటగిరి నియోజక వర్గ ఈ ఆర్ ఓ భరత్ నాయక్ తాసిల్దారు శిరీష, మున్సిపల్ కమిషనర్ కిరణ్ తో కలిసి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు.. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పై బి ఎల్ ఓ లకు సూచనలు ఇస్తూ..ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, తప్పులు లేని మరియు పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.

# అమర హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ మెడిసిన్ డే 2026 ఘనంగా నిర్వహణ

**అత్యవసర వైద్య సేవలలో ముందుండే సిబ్బందికి ఘన సన్మానం - - ప్రాణరక్షణ వైద్య సేవల పట్ల అమర హాస్పిటల్ కట్టుబాటు పునరుద్ఘాటన.**

**తిరుపతి ఉత్తేజిత మే 27.**



అమర హాస్పిటల్ లో ఎమర్జెన్సీ మెడిసిన్ డే 2026 ను ఘనంగా నిర్వహించారు. అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యత, ప్రాణరక్షణలో ముందుండే వైద్య సిబ్బంది అంకితభావం, మరియు సమాజానికి సమయానుకూల అత్యవసర సేవలు అందించేందుకు అవసరమైన సమిష్టి కృషిని గుర్తుచేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డా రమాదేవి గౌరినేని మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి సీనియర్ ఆర్టీఓ ఇన్‌స్పెక్టర్ వెంకట సుబ్రహ్మణ్యం.. తిరుపతి డీఎస్పీ మరియు షీ టీమ్ లీడ్ శ్రీలత; తిరుపతి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి. తిరుపతి టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ విశిష్ట అతిథులుగా విచ్చేశారు. వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యం, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిబ్బంది, సపోర్ట్ స్టాఫ్‌తో పాటు ప్రజాసేవ మరియు సామాజిక సంస్థల ప్రముఖులు పాల్గొని ఎమర్జెన్సీ మరియు ట్రామా కేర్ సేవల ఆత్మను కొనియాడారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వ్యాప్తంగా క్లినికల్ మరియు నాన్-క్లినికల్ సిబ్బందితో కలిసి సిపిఆర్ చాలెంజ్ నిర్వహించారు. ప్రాణరక్షణ పునరుద్ధరణ నైపుణ్యాలు మరియు అత్యవసర సిద్ధతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. వివిధ విభాగాల ఉద్యోగులు చురుకుగా పాల్గొని, అత్యవసర పరిస్థితుల్లో ప్రతి క్షణం మరియు ప్రతి స్పందన ఎంతో ముఖ్యమని తెలియజేశారు.అలాగే ఎమర్జెన్సీ మెడిసిన్ డే క్విజ్ పోటీలు నిర్వహించగా, ఎమర్జెన్సీ కేర్, ట్రామా సిస్టమ్స్, డిజాస్టర్ రెస్పాన్స్, క్రిటికల్ కేర్ మరియు వైద్య అవగాహన అంశాలపై జ్ఞానపరమైన మరియు ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఎమర్జెన్సీ విభాగంలో సేవలందిస్తున్న వైద్యులు, నర్సులు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ , హౌస్‌కీపింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, టెక్నీషియన్లు, అడ్మినిస్ట్రేటివ్ మరియు సపోర్ట్ స్టాఫ్‌లను ప్రత్యేకంగా సన్మానించారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా కరుణతో, సమర్థవంతంగా రోగులకు సేవలందిస్తున్న వారి సేవలను ప్రశంసించారు.

అమర హాస్పిటల్ మరియు అమర ట్రామా ఎమర్జెన్సీ సిస్టం అందిస్తున్న అత్యుత్తమ అత్యవసర వైద్య సేవలు, ట్రామా స్పందన వ్యవస్థలు మరియు మానవతా కార్యక్రమాలను అభినందించారు. రోగి కేంద్రిత వైద్యం, ట్రామా మేనేజ్‌మెంట్, అత్యవసర సిద్ధత, సామాజిక భాగస్వామ్యం మరియు ప్రాంతంలో అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయడంలో అమర హాస్పిటల్ చేస్తున్న కృషిని కొనియాడారు.

**ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ గౌరీనేని మాట్లాడుతూ:**

"ఎమర్జెన్సీ మెడిసిన్ అనేది ఆరోగ్య సేవల అసలైన ఆత్మ. మనిషి జీవితం అత్యంత ప్రమాదంలో ఉన్న సమయంలో వెంటనే స్పందించడం అత్యవసర వైద్య సేవల ముఖ్య లక్ష్యం. అమర హాస్పిటల్‌లో వేగం, సాంకేతికత, జట్టు భావన మరియు మానవత్వాన్ని సమన్వయం చేస్తూ అత్యుత్తమ అత్యవసర వైద్య సేవలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము" అని తెలిపారు.

**డాక్టర్ రమాదేవి గౌరీనేని మాట్లాడుతూ:**

"ప్రతి విజయవంతమైన ఎమర్జెన్సీ స్పందన వెనుక అంకితభావంతో పనిచేసే గొప్ప బృందం ఉంటుంది. అత్యంత క్లిష్ట సమయాల్లో రోగులు మరియు వారి కుటుంబాలకు సేవలందిస్తున్న వైద్యులు, నర్సులు, ఈఎంటి లు, టెక్నీషియన్లు, హౌస్‌కీపింగ్, భద్రతా సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ మరియు సపోర్ట్ టీమ్‌లందరికీ ఈ సందర్భంగా మా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.

**డాక్టర్ టమోరీష్ కొలె మాట్లాడుతూ:**

"ఎమర్జెన్సీ మెడిసిన్ అనేది కేవలం ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితులకు చికిత్స అందించడం మాత్రమే కాదు; ట్రామా, విపత్తులు, మహమ్మారులు మరియు ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సమర్థ ఆరోగ్య వ్యవస్థను నిర్మించడం కూడా ఎంతో ముఖ్యమైనది. ఏ టి ఎస్ ద్వారా అత్యవసర సిద్ధత, ట్రామా వ్యవస్థల అభివృద్ధి, ప్రీ-హాస్పిటల్ కేర్ మెరుగుదల మరియు ప్రతి సెకను కీలకమైన సమయంలో ప్రతి రోగికి సమయానికి ప్రాణరక్షణ సేవలు అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు.

అమర హాస్పిటల్ అత్యవసర వైద్య సేవల అభివృద్ధికి ఇన్నోవేషన్, ట్రైనింగ్, మల్టీడిసిప్లినరీ సహకారం, సిమ్యులేషన్ ఆధారిత విద్య, ట్రామా సిస్టమ్ డెవలప్‌మెంట్ మరియు కమ్యూనిటీ ఫోకస్డ్ ఎమర్జెన్సీ ప్రిపేర్డ్‌నెస్ కార్యక్రమాల ద్వారా నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించింది.

ప్రపంచవ్యాప్తంగా ఎమర్జెన్సీ మెడిసిన్ డేను అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడానికి మరియు అత్యవసర పరిస్థితుల్లో సేవలందిస్తున్న వైద్య సిబ్బందిని గౌరవించడానికి నిర్వహించారు.

# పట్టా గోపమ్మకు సీపీఐ ఘన నివాళి

**రేణిగుంట ఉత్తేజిత మే 27.**



భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి పి ఎల్ నరసింహులు అమ్మగారైన గోపమ్మ చెన్నై హాస్పిటల్ లో మంగళవారం పరమపదించారు. బుధవారం ఉదయం 9 గంటలకు రేణిగుంట లోని పి ఎల్ నరసింహులు స్వగృహం లో గోపమ్మ (84) పార్థీవ దేహాన్ని కి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు జిల్లా కార్యదర్శి పి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ జనమాల గురవయ్య వి ఉదయ్ కుమార్ కత్తి రవి చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎన్ డి రవి రేణిగుంట మండల సిపిఐ కార్యదర్శి వై ఎస్ మణి కార్తీక్ గోవింద స్వామి డి రామచంద్రయ్య వినయ్, అభ్యుదయ వేదిక రాష్ట్ర నాయకులు కె వి రమణ, క్షేత్రపాల్ రెడ్డి, హమాలీ యూనియన్ నేతలు బాబు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా నగర కార్యదర్శి ఎన్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ విజేతలకు బహుమతులు పంపిణీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 27 :**



నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం పి లింగాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ గుడి 3వ వర్షిహోత్సవ సంధర్భంగా వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కేశవరెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డి పోటీలకు 1వ బహుమతి రూ. 20వేలు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆం.ప్ర. రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాత, 2వ బహుమతి రూ. 15వేలు డా॥ ధార సుధీర్ , నందికొట్కూరు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి, 3వ బహుమతి రూ. 10వేలు పి లింగాపురం గ్రామం బొబ్బిటి రామలింగారెడ్డి , వైసిపి సీనియర్నాయకులు, 4వ బహుమతి రూ. 5వేలు,ఎన్. రమణారెడ్డి , నగదు స్పాన్సర్ చేయడం జరిగింది గెలుపొందిన విజేతలకు కేశవరెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు.పి లింగాపురం గ్రామం వైసిపి నాయకులు పెరుగు శ్రీధర్ రెడ్డి క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించారు.ఈ కార్యక్రమంలో సుంకులమ్మ గుడి ఆలయ కమిటీ మెంబర్లు,పీ లింగాపురం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

# టిడిపి మహిళకు అన్ని విధాల చేయూత

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 27:**





విద్య, ఉద్యోగం, ఆర్థికంగా మహిళలకు చేయూత,స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం.దీపం 2.0 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు,స్వయం ఏపీతో డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ టిడిపి విజయంలో మహిళలదే కీలక పాత్ర. అందుకే ఈ మహానాడును ఆడబిడ్డలకు అంకితం చేస్తూ మహిళలను అన్ని విధాన ఆదుకోవడం జరిగిందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పార్లమెంట్ ఇన్చార్జి మండ్ర శివానందరెడ్డి క్లస్టర్ ఇంచార్జిలు పేర్కొన్నారు. బుధవారం టిడిపి రాష్ట్రవ్యాప్తంగా పసుపు పండగ మహానాడు కార్యక్రమం నిర్వహణలో భాగంగా నందికొట్కూరు పట్టణం బ్రాహ్మణ కొట్టుకూరు క్లస్టర్ నెం.2,5,6 ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం మాండ్ర శివానందరెడ్డి టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వర్చువల్ మహానాడు తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ వెంకట శివుడు యాదవ్, నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్రా సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, బ్రాహ్మణకొట్కూరు సొసైటీ చైర్మన్ హరి సర్వోత్తమ్ రెడ్డి, యువ నాయకులు ఉదయ్ కిరణ్ రెడ్డి,బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్.నందికొట్కూరు పట్టణ లోని 5 6 క్లస్టర్ ఇంచార్జీలు టిడిపి మహిళా నాయకురాలు,బూత్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, కె ఎస్ ఎస్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాల్సిందే !

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలతో దేశ ఆర్థిక వ్యవస్థకు సావాల్‌గా మారింది. అలాగే దేశంలో అలజడులకు కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు తోడు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారి కారణంగా పలు రాష్ట్రాలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నాయి. దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. ఓటర్లుగా ఉన్న విదేశీయులను మొన్నటి ఎన్నికలకు ముందు సర్ ప్రక్రియలో లక్షల్లో తొలగించారు. దీనిపై నాటి సిఎం మమతా బెనర్జీ నానాయాగీ చేశారు. అసలు ఎంతమంది ఉన్నారన్నదానికి లెక్కాపత్రం లేనంతగా ఇక్కడ అక్రమ వలసదారులు చేరిపోయారు. అమెరికాలో ట్రంప్ వచ్చాక నిర్దాక్షిణ్యంగా అక్రమ వలసదారులను తన్ఇన తరిమేశారు. ప్రపంచ దేశాలు నిరసనలు వ్యక్తం చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. ఇది ఓ హెచ్చరికగా అన చర్యలు నిలిచాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి చర్యలను కఠినంగానే తీసుకోక తప్పదు. ఈ క్రమంలో బెంగాల్లో అక్రమవలసదారులపై ప్రభుత్వం కోరడా ఝుళిపించింది. ఇకపోతే అక్రమ వలసతకు చెక్ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అక్రమ వలసలు, చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశంలో జరుగుతున్న అసహజ జనాభా మార్పులపై అధ్యయనానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్య భారతదేశ సార్వభౌమత్వా నికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు పెనుసవాలుగా మారడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది స్వాతంత్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నవోలేకర్ అధ్యక్షత వహించే కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, జనగణన కమిషనర్ సభ్యులుగా ఉంటారని, హోంశాఖ సంయుక్త కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని 'ఎక్స్'లో చేసిన పోస్టులో షా పేర్కొన్నారు. అక్రమ వలసలు, సరిహద్దుల్లో చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులతో పాటు మత, సామాజికవర్గాల వారీగా అసాధారణ జనాభా మార్పుల సరళిని ఈ కమిటీ సమగ్రంగా విశ్లేషిస్తుందని తెలిపారు. ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా తెలిపారు. ఇదిలా వుంటే బెంగాల్లో అక్రంగా తిష్టవేసిన వారు ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరారు. మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడ్డవారు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు పొంది, స్థానికులనే సవాల్ చేసే స్థాయికి చేరారు. ఈ క్రమంలో కొత్తగా అధికారం చేపట్టిన సువేందు అధికారి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ వసలదారులను తరిమేసే పనులు చేపట్టింది. కొంచెం కఠినంగానే హెచ్చరించింది. తన్ని తరిమేసే వరకు ఆగకుండా పారిపోవాలని హెచ్చరించింది. ఈ క్రమంలో సరిహద్దులకు బంగ్లా అక్రమచొరబాటుదార్లు చేరుకుంటున్న దృశ్యాలు చూస్తున్నాం. దీనిని బట్టి ఎంతగా ఇక్కడ తిష్టవేశారో అర్థం చేసుకోవచ్చు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన

**నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ మాండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి..**

**ఉత్తేజిత ప్రతినిధి.. నందికొట్కూరు. మే 27**




పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ మాండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి ముస్లిం సోదరులకు ముందస్తుగా గురువారం జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యతను పెంపొందించే గొప్ప పండుగలలో బక్రీద్ ఒకటని తెలిపారు. ఈ పవిత్ర సందర్భంగా ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.మత సామరస్యానికి బక్రీద్ పండుగ ఒక గొప్ప సందేశమని పేర్కొంటూ, అన్ని వర్గాల ప్రజలు శాంతి, సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మాండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఓర్వకల్లులో ఘనంగ మహానాడు--2026 వేడుకలు

**:టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగముని**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 27 :**



ఓర్వకల్లు మండలంలోని, నన్నూరు గ్రామం, రాగ మయూరి దగ్గర, 3వ క్లస్టర్ ఆధ్వర్యంలో హైబ్రిడ్ పద్ధతిలో ఎంతో ఘనంగా నిర్వహించిన మినీ మహానాడు--2026 వేడుకలలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉ ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమంలో ఏపీ ఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవ కోసం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు కీలక వేదికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జీలు, క్లస్టర్ ఇంచార్జి మోహన్ రెడ్డి, నాగిరెడ్డి, గిడ్డయ్య, ఆదిరెడ్డి, ఖాజా మియా, రవికుమార్, విధేయుడు శివన్న, పది గ్రామాల నుండి వచ్చిన బూతు ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

ఉత్తేజిత దినపత్రిక

# మహా సంకల్పాలకు వేదిక మహానాడు

## తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం నాయకులు

శ్రీకాళహస్తి,మే 27 ఉత్తేజిత:



తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని దశదిశలా వ్యాప్తి చేసిన మన తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు... మహా సంకల్పాలకు వేదిక అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.ప్రపంచ వ్యాప్తంగా నెలకొని ఉన్న ఆర్థిక సంక్షోభం కారణంగా తెలుగుదేశం పార్టీ ఏటా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని హైబ్రిడ్ విధానంలో నిర్వహించడం కూడా టిడిపి యొక్క ఆలోచనా శక్తికి నిదర్శనం అని, అందులో భాగంగానే ఈరోజు మంగళగిరిలో కేంద్ర కార్యాలయం వేదికగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది క్లస్టర్ లలోని కార్యకర్తలు వర్చువల్ గా పాల్గొంటున్నారని తెలిపారు. గ్రామ స్థాయి కార్యకర్త కూడా ప్రత్యేకంగా మహానాడులో భాగం కావడం నిజంగా తెలుగుదేశం పార్టీ సాధించిన గొప్ప విషయం అని కొనియాడారు.'స్త్రీ శక్తి థీమ్' తో స్త్రీ శక్తి ప్రధాన థీమ్ తో మొదలైన మహానాడు వేడుకలు.. ప్రజల నమ్మకాలను నిలబెట్టుకునేలా అనేక తీర్మానాలను పార్టీ ప్రవేశ పెట్టడం జరిగిందని, పార్టీ పైన మహిళలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచిందని కొనియాడారు.మహిళా సాధికారత సాధించడం ద్వారానే సమాజాన్ని అభివృద్ధి చేయగలమని నమ్మి ఆచరణలో చూపిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. గతంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం, నేడు సూపర్ సిక్స్ ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్న గొప్ప రాజకీయ వేదిక తెలుగుదేశం పార్టీ ఒక్కటే అని కొనియాడారు. తెలుగు మహిళల ఆత్మవిశ్వాసానికి అద్దం పట్టేలా స్త్రీశక్తి థీమ్ ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీకి ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం, మహేష్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న మహానాడు - 2026 క్లస్టర్ -3 వేదిక వద్ద తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గాదిపాకుల గోపీనాథ్, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, కె.సుధాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు నాయకులు వినయ్, లోకేష్, సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్, నూర్ మొహమ్మద్, తుపాకుల ప్రసాద్, రఫీ, షాహిద్, ఆదిల్, అమన్, పండు, పోలయ్య, రమేష్, మునెమ్మ, పోలమ్మ, రత్నమ్మ, చెంచమ్మ, వెంకటలక్ష్మి, పార్వతమ్మ, గంగమ్మ, గీత, భవానీ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ నాయుడు సేవలు వెలకట్టలేనివి! స్టార్ కృష్ణ...

తిరుపతి ఉత్తేజిత మే 27.




మంగళం డిపోలో డ్రైవర్ గా పనిచేస్తూ ఈ నెల 31 వ తేదీన పదవీ విరమణ చేస్తున్న ఎం.మోహన్ నాయుడు కు పదవీ విరమణ వీడ్కోలు సభ మంగళం డిపో మేనేజర్ కార్యాలయంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళం డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న స్టార్ కృష్ణ విచ్చేశారు. విశిష్ట అతిథులుగా ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జెనరల్ సెక్రటరీ ఆవుల ప్రభాకర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.ఆర్.చంద్రా, మస్తాన్ హాజరైనారు. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ మోహన్ నాయుడు గత ముప్పై ఏళ్లుగా ఆర్టీసీలో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తూ, ఎటువంటి రిమార్కులు లేకుండా సర్వీసు పూర్తి చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు.తన బస్సులో ఎక్కువమంది ప్రయాణీకులను ఎక్కించుకొని సంస్థకు ఎక్కువ ఆదాయం తీసుకొని వచ్చేవాడిని శ్లాఘించారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జెనరల్ సెక్రటరీ ఆవుల ప్రభాకర్ మాట్లాడుతూ, మోహన్ నాయుడు ఎంప్లాయీస్ యూనియన్ కు క్రమశిక్షణ గల ఒక సైనికుడిగా పనిచేశాడని, ఇలాంటివారు యూనియన్ లలో చాలా అరుదుగా ఉంటారని తెలిపారు. యూనియన్ నాయకులు వర్మ, సురేష్, సిద్ధప్ప మాట్లాడుతూ, రిటైర్మెంట్ ద్వారా వచ్చిన డబ్బులను ఒక ప్రణాళికా బద్ధంగా వాడుకోవాలని తెలిపారు.తిరుపతి జిల్లా సెక్రటరీ మస్తాన్ మాట్లాడుతూ మోహన్ నాయుడు చాలా తెలివైనవాడని , ఆర్థిక శాస్త్రం గురించి మంచి అవగాహన ఉన్న వ్యక్తి అని కొనియాడారు.పదవీ విరమణ చేస్తున్న మోహన్ నాయుడు మాట్లాడుతూ ఆర్టీసీ తనకు అమ్మలాంటిదని , అలాంటి సంస్థను వీడివెళ్లడం చాలా బాధగా ఉందని భావోద్వేగానికి గురయ్యాడు.తరువాత మోహన్ నాయుడు కు ఆర్టీసీ యాజమాన్యం తరఫున ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ స్టార్ కృష్ణ, సిద్ధప్ప, ఎస్.వి.రెడ్డి ,కామరాజ్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంప్లాయీస్ అసోసియేషన్ తరఫున ఆవుల ప్రభాకర్,మస్తాన్,చంద్రా,శేషు,టి.వి.బాబు,వెంకటేష్ తదితరులుతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోనెగండ్ల క్లస్టర్-7 లో మహానాడు ఘనంగా నిర్వహణ

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా డిజిటల్ మహానాడు వీక్షణ

గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :-( రిపోర్టర్ రుద్ర )



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం మండలకేంద్రమైన గోనెగండ్లలోని వివర్స్ కాలనీలోని కుర్ని కళ్యాణ మండపంలో గోనెగండ్ల క్లస్టర్-7 పరిధిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్ రంగస్వామి నాయుడు మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె రామకృష్ణ పాల్గొన్నారుఈ సందర్భంగా అమరావతిలో జరుగుతున్న డిజిటల్ మహానాడును స్థానికంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు.మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరావతి మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు చేసిన ప్రసంగాలను ఆసక్తిగా వీక్షించారు.ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. టీడీపీ మహిళలకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షురాలు కృష్ణమ్మ తెలిపారు. ఇవాళ గోనెగండ్లలో నిర్వహించిన మహానాడులో ఆమె పాల్గొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం అమలైనా, కాకపోయినా పార్టీ తరఫున ఇస్తామని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చెప్పడం సంతోషదగ్గ విషయమని ఆమె పేర్కొన్నారు. ఈ మహానాడు 'స్త్రీ శక్తి' థీమ్ కొనసాగుతోందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ నాయకులు, మండల నాయకులు, యువత, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మహా అద్భుతంగా మహానాడు వేడుకలు

ఉత్తేజిత న్యూస్ మే 27 సి.బెళగల్




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీర్తిశేషులు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా మహానాడు వేడుకలను రెండు రోజులపాటు టీడీపీ పార్టీ కార్యవర్గం ఘనంగా నిర్వహిస్తున్నారు. సి.బెళగల్ మండలంలో రెండు క్లస్టర్ లు ఉండగా, మండల కేంద్రంలో మొదటి క్లస్టర్ ఇంచార్జ్ ధనుంజయ ఆధ్వర్యంలో, శెట్టిబలిజ కమ్యూనిటీ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ చంద్రశేఖర్, సి బెళగల్ ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు బోయ హరికృష్ణ పాల్గొన్నారు .మొదటిగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేస్తూ కొనియాడారు. మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నడుమ ఎన్ని విభేదాలు ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరం కలిసి తెలుగుదేశం పార్టీ సత్తాను చాట్తామని ,అందుకు అందరూ మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు కార్యకర్తలు సహకరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సంఘాల సీనియర్ నాయకులు హనుమంతు మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు దళితుల కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించాడని, తెలుగుదేశం పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశం పేదవారికి కూడు గూడు గుడ్డ కల్పించడమే ముఖ్య ఉద్దేశమని మహానాడు కార్యక్రమంలో కార్యకర్తలకు తెలియజేశారు. అనంతరం కోడుమూరు తెలుగు యువత అధ్యక్షులు కొత్తకోట హరికృష్ణ మాట్లాడుతూ మా కొత్తకోట గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసి,సర్పంచ్ రెండు గెలిపించి పార్టీ నాయకులకు కానుకగా ఇస్తామని, మా గ్రామంలో ఎంత పెద్ద నాయకులు పోటీలో ఉన్న తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని భీమా వ్యక్తం చేశారు. ఈ మహానాడు కార్యక్రమానికి మండలంలోని మాజీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఎంపిటిసి ఈరన్న గౌడ్, సంఘాల అనుమంతు, పలుకు దొడ్డి గిడ్డయ్య గౌడ్, నరసింహ, మండల ఐటీడీపీ అధ్యక్షులు నల్లారెడ్డి, భూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, తిమ్మం దొడ్డి సూర్యచంద్ర, చరణ్ గౌడ్, సోమనాథ్ గౌడ్,ఎనగండ్ల తిమ్మప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అదేవిధంగా పోలకల గ్రామంలో రెండవ క్లస్టర్ ఇంచార్జ్ అమర్నాథ్, సొసైటీ చైర్మన్ బోయ చిన్న తిమ్మప్ప ఆధ్వర్యంలో మహానాడు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేటాయించిన గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని మహానాడు వేడుకలను స్క్రీన్ పై చూస్తూ సంతోషించారు.



# పేద వాడి గుండె చప్పుడే 'తెలుగుదేశం'

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి , మే 27 ఉత్తేజిత :

తొట్టంబేడు మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో బుధవారం మహానాడు--2026 వర్చువల్ గా పండుగల నిర్వహించారు. తొట్టంబేడు మండలంలోని 11, 12 క్లస్టర్ల వర్చువల్ వేడుకల్లో నాయకులు, పాల్గొన్నారు. ఈ.కార్యక్రమానికి ముందుగా యుగపురుషుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభా ప్రాంగణంలో కేడర్‌తో కలిసి మహానాడు లైవ్ స్క్రీనింగ్‌ను వీక్షించారు. అధినేత టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశక ప్రసంగం సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈసారి మహానాడు థీమ్ 'స్త్రీ శక్తి' కావడం, అలాగే యువనేత నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరుగుతున్న మొదటి మహానాడు ఇదే కావడంతో నియోజకవర్గ కేడర్ అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. కూటమి ప్రభుత్వ ప్రజా రక్షణ పాలనలో మన పసుపు జెండాను మరింత ఎత్తుకు ఎగరేస్తూ.. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రగతి కోసం మనమంతా పునరంకితం అవుదాం అంటూ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రావెళ్ళ మునిరాజా నాయుడు మాజీ జెడ్పిటిసి వెంకటాచలం, టిడిపి నాయకులు కొన్నలి రమేష్, లెక్కల మురళి నాయుడు, కొర్రపాటి వాసు నాయుడు, తొట్టంబేడు మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ ను కలిసిన గోనెగండ్ల మండల అధ్యక్షులు నస్రుద్దీన్

గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :-



( రిపోర్టర్ రుద్ర )వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గోనెగండ్ల మండల అధ్యక్షుడు నసురుద్దీన్, జిల్లా కార్యదర్శి బందేనవాజ్ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రోజు కలిశారు. నేతలు జగన్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలోని సమస్యలు వివరించారు. అనంతరం జగన్ వారితో మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి కృషి చేయాలని, ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవాలని మన ప్రభుత్వం వచ్చాకా అన్ని సమస్యలు తీరుస్తామని జగన్ సూచించినట్లు వారు తెలిపారు.

# తిరుమలలో జనసందోహం..

ఉత్తేజిత స్టాఫ్ రిపోర్టర్ మే 27.



**సర్వదర్శనానికి 24 గంటల సమయం, హుండీ ఆదాయం 4 కోట్లు!.. ఏడుకొండలపై క్యూ కాంప్లెక్స్ వెలుపల కిలోమీటర్ల మేర భక్తులు..... నిరంతరాయంగా టీటీడీ సేవల పంపిణీ తిరుమల లో అన్ని కంపార్ట్‌మెంట్లు ఫుల్,...**

తెలుగు రాష్ట్రాల్లో వేసవి సెలవులు ముగుస్తుండటంతో తమ మొక్కులు తీర్చుకునేందుకు పిల్లలతో కలిసి పెద్ద ఎత్తున తిరుమలకు భక్తులు చేరుకుంటున్నారు.దీంతో తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ మునుపెన్నడూ లేని విధంగా కొనసాగుతోంది. వేసవి సెలవుల నేపథ్యంలో దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో ఏడుకొండలు జనసందోహంగా మారాయి. తిరుమల వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోవడంతో, స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ కాంప్లెక్స్ వెలుపల కిలోమీటర్ల మేర క్యూలైన్లలో వేచి ఉన్నారు. ప్రస్తుతం ఉన్న రద్దీ దృష్ట్యా, ఎలాంటి దర్శనం టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం (శీఘ్రదర్శనం కానిది) లభించడానికి సుమారు 24 గంటల సమయం పడుతున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు.ఓవైపు ఎండలు, మరోవైపు వర్షాలు కురుస్తుండటంతో క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకుంటున్నారు. ఈ క్రమంలోనే వారికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు నిరంతరాయంగా మంచినీరు, పాలు, అన్నప్రసాదాల పంపిణీ చేపడుతున్నారు.ఇదిలా ఉంటే నిన్న (మంగళవారం) ఒక్కరోజే స్వామివారిని 89,403 మంది భక్తులు దర్శించుకోగా.. మొక్కులు తీర్చుకునేందుకు గాను 44,234 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. నిన్న శ్రీవారి హుండీ కానుకల ద్వారా రికార్డు స్థాయిలో రూ. 4 కోట్ల ఆదాయం వచ్చినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీ శని, ఆదివారాల్లో మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు మరిన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రేణిగుంటలో "బడి పిలుస్తోంది" కార్యక్రమం...

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం... శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి ఆహ్వానం...

రేణిగుంట ఉత్తేజిత మే 27.



వచ్చే నెల 4వ తేదీన (04-06-2026) రేణిగుంట మండలంలో నిర్వహించనున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిని విద్యాశాఖ అధికారులు కోరారు. సోమవారం సాయంత్రం తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి ఇందిరదేవి, రేణిగుంట మండల విద్యాశాఖ అధికారి రంగనాథయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకలగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే కాకుండా, నాణ్యమైన విద్యను అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. మండలంలోని విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో గాజులమన్యంపాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఆర్. మల్లవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తదితరులు ఉన్నారు. ఈ మేరకు రేణిగుంట మండలం వ్యాప్తంగా "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు ఉపాధ్యాయులకు సూచించారు.

# పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

శ్రీకాళహస్తి, మే 27 ఉత్తేజిత



: భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న నెహ్రూ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళిక రూపకర్త స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ నేటి యువతరానికి ఆదర్శప్రాయులు అని, నాడు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడినటువంటి ఏకైక వ్యక్తి నెహ్రూ అని కొనియాడారు., యువకులు విద్యను అభ్యసించాలని బాలలకు నిర్బంధ విద్యను, ఉచిత ప్రాథమిక విద్యను, భారతదేశ భవిష్యత్తు యువకులే అని మెడికల్ కాలేజీలు,ఐఐటి కాలేజీలు రూపకర్త వారేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు, మహేష్, అరుణ్, మాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# లో వోల్టేజీ సమస్యను పరిష్కరించండి

శ్రీకాళహస్తి,మే 27 ఉత్తేజిత :



శ్రీకాళహస్తి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న బంగారమ్మ కాలనీలో లో-వోల్టేజీ సమస్యను తక్షణం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ సభ్యులు బుధవారం బంగారమ్మ కాలనీలో పర్యటించారు. లో-వోల్టేజీ సమస్యపై బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘంతో కలిసి నిరసన తెలిపారు. పుల్లయ్య మాట్లాడుతూ 13, 14, 15, 16 వీధుల్లో సుమారు 100 కుటుంబాల వారు లో-వోల్టేజీ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. బాధిత కుటుంబాల అభ్యర్థన మేరకు కూటమి ప్రభుత్వం కొలువైన 2024 జూన్ 12వ తేదీన కాలనీలో దిమ్మె, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్తు స్తంభాలు కూడా నాటారని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచిపోతున్నా ఇప్పటివరకు తీగలు లాగి సరఫరా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాలనీవాసులు వేసవికాలం తీవ్ర విద్యుత్ కష్టాలను అనుభవిస్తున్నారని వాపోయారు. ఫ్యాన్లు తిరగక, మోటార్లు పనిచేయక, ఏసీలు కాలిపోతూ ఉక్కపోతల నడుమ మంచినీటి కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖాధికారులు స్పందించి తక్షణమే లో-ఓల్టేజీ సమస్యను పరిష్కరించుకుంటే ఏడీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, గురునాథం, బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు లీలా మోహన్, సభ్యులు హేమాంభరధరరావు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి!



**ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు. గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమూనాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చి ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది.**

ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30 మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.

ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జర్గ÷న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవస రమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణిం చవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యా యి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది.

ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై-రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్‌ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్‌ఎంసి విభజన


- నగరంలో మంచినీటి సమస్యను పట్టించుకోని ప్రభుత్వం
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపణ



**హైదరాబాద్, మే 26 :** కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. మజ్లిస్ ఒత్తిడితో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని మతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని అన్నారు. భాగ్యనగరంలో చిన్న వాన పడితే.. నగరం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని విశ్వనగరంగా బీజేపీ మాత్రమే మార్చగలదని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతి రహితమైన పరిపాలనను బీజేపీ మాత్రమే అందిస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు.

# ఎండల తీవ్రత మరింత పెరుగుదల

## రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్, మే 26 :** ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నట్టు వాతావరణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఎండల తీవ్రత మరింతగా కొనసాగనుంది. వరుసగా రోహిణి రెండోరోజు కూడా ఎండలు మండుతున్నాయి. నిజానికి రుతుపవనాలు ఈనెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ వాతావరణ మార్పులతో, జూన్ 5నుంచి 10 వరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉన్నదని తెలిపింది. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్నట్టు హెచ్చరించింది. 20 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 46.4, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 46.4, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 46.3, ఖమ్మం జిల్లా ఏన్కూర్‌లో 46.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని తెలిపింది. రాష్ట్రంలో మరో నాలుగురోజులపాటు తీవ్రమైన ఎండలు, వడగాలులు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ క్రమంలోనే ఆదివారం ఒక్కరోజే దాదాపు 42మంది మృతి చెందారు. ఒక్క వరంగల్‌లోనే అత్యధికంగా 20మంది మృతి చెందగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10మంది, కరీంనగర్‌లో 8 మంది, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృత్యువాతపడ్డారు. రాబోయే రోజుల్లో కూడా 43 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు హెచ్చరించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టగా, సాయంత్రం మాత్రం అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిశాయని వివరించింది. ముఖ్యంగా నల్లగొండ, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసినట్టు తెలిపింది. కామారెడ్డి, మెదక్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వాన కురువగా, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్‌లో భారీ వర్షం కురిసినట్టు పేర్కొన్నది.

# అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో మహానాడు

- టిడిపి పాలనా విజయాలు ప్రజలకు వివరిస్తాం
- ఎమ్మెల్యే బోండా ఉమ వెల్లడి

**అమరావతి, మే 26 :** రాష్ట్ర, దేశ పరిస్థితుల దృష్ట్యా ఈసారి మహానాడును అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. జూమ్ యాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1870 క్లస్టర్లలో ఒకేసారి ఈ కార్యక్రమం నిర్వహించడం ఒక రికార్డుగా నిలవబోతోందని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'గత 23-24 నెలల పరిపాలనలో యువత కోసం మెగా డీఎస్సీ ద్వారా 17,000 నుంచి 18,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం'.. 'గ్రూప్ 4, ఎస్ఐ, 5 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. చదువు మధ్యలో ఆపేసిన వారికి.. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి బ్యాంకు సపోర్టుతో రుణాలు అందిస్తున్నాము. ఈసారి మహానాడు 'మహిళా శక్తి' థీమ్ మీద జరుగబోతోంది. దీని ముఖ్య ఉద్దేశం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే. డ్వాక్రా మహిళలకు ఎటువంటి హామీ లేకుండా 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నాము'.. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నాము. డ్రగ్స్ వాడకాన్ని వెంటనే గుర్తించేలా పోలీసులకు 'స్పాట్ అనాలసిస్' కిట్లను అందించాము. ఈసారి మహానాడులో రైతులకు, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు సంబంధించి ప్రత్యేక తీర్మానాలు చేయబోతున్నాము' అని తెలిపారు.

# టిడిపి కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు

- ఈ మహానాడు గిన్నిస్ రికార్డు ఎక్కబోతోంది
- టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా

**అమరావతి, మే 26 :** తెలుగుదేశం పార్టీ ఈసారి నిర్వహించే మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కబోతుందని ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడుతో అనుసంధానం కాబోతున్నారని పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. ఇప్పటివరకు 1851 క్లస్టర్లతో సాంకేతికంగా మ్యాపింగ్, అనుసంధానం పూర్తయిందని తెలిపారు. మిగతా 24 క్లస్టర్లలో నెట్ కవరేజ్ లేకపోవడంతో వారందరిని మండల కేంద్రాలకు తీసుకువచ్చి మహానాడులో పాల్గొనే విధంగా చేస్తున్నామని వివరించారు. మొత్తం 20 తీర్మానాలు రెండు రోజుల్లో పూర్తిచేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ తీర్మానాలపై రెండు రోజుల్లో 65 నుంచి 80 మంది వరకు మాట్లాడుతారని చెప్పారు. మహిళలే కేంద్రంగా ఈసారి మహానాడు జరగనుందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు వస్తాయని చెప్పారు. ఏపీలో అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డుపడటం, రాజధాని అమరావతి, పోలవరంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మాట్లాడతామని అన్నారు. వైసీపీ హయాంలో చేసిన అరాచకాలపై కూడా మహానాడులో చర్చిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. మహానాడులో జగన్ అండ్ కో ప్రజా వ్యతిరేక చర్యలపై చర్చించడంతో పాటు తీర్మానం కూడా చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాజకీయ తీర్మానం కూడా ఉంటుందని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహానాడు జరుగుతుందని చెప్పుకొచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. సాంకేతికంగా కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అనుసంధానం చేశామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

- సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం
- సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, మే 26 :** మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

# మరోమారు పెరోల్‌పై బయటకు డేరాబాబా

## 9 ఏళ్లలో 16 సార్లు పెరోల్ పొందిన గుర్మీత్

**న్యూఢిల్లీ,మే 26 :** అత్యాచార కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న దేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ అలియాస్ డేరా బాబా మరోసారి 30 రోజుల పెరోల్‌పై విడుదలయ్యారు. హరియాణాలోని సునారియా జైలు నుంచి మంగళవారం బయటకు వచ్చారు. 2017లో శిక్ష పడిన తర్వాత ఆయనకు 16వసారి పెరోల్ లభించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తన శిష్యురాళ్లు ఇద్దరిపై అత్యాచారానికి ఒడిగట్టిన నేరానికి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ మరోసారి పెరోల్‌పై విడుదలయ్యారు. 2017లో అతడికి శిక్ష పడిన నాటినుంచి పెరోల్‌పై తాత్కాలికంగా విడుదలవడం ఇది 16వ సారి. శిక్ష అనుభవిస్తున్న గత 9 ఏళ్లలో 400 రోజులకు పైగా అతడు జైలు బయటే గడిపాడు. ప్రస్తుత పెరోల్ కాలంలో డేరా బాబా సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయంలోనే ఉంటారని న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. 2002లో ఒక జర్నలిస్టు హత్య కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు డేరా బాబాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించగా.. ఏడేళ్ల జైలు జీవితం తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. ఆ తర్వాత, తన శిష్యురాళ్లపై లైంగిక వేధింపుల కేసులో 2017లో గుర్మీత్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధించారు. నాటినుంచి జైల్లోనే ఉంటున్నాడు. 2020 నుంచి ఇప్పటివరకు వివిధ కారణాలతో 16 సార్లు పెరోల్‌పై విడుదలై.. రోజులతరబడి బయటే తిరుగుతున్నారు. ఇప్పటికి గుర్మీత్ శిక్ష ప్రారంభమై 9 ఏళ్లు అవుతోంది. ఈ 9 ఏళ్ల కాలంలో ఆయన 400 రోజులకు పైగా జైలు బయటే గడిపారు. ప్రస్తుత పెరోల్ కాలంలో గుర్మీత్.. సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలో ఉండనున్నారు. అధికారులు కఠిన నిఘా మధ్య ఆయనను అక్కడికి తరలించినట్లు సమాచారం.



# గవర్నర్‌ను కలిసిన టిఆర్ఎస్ అధినేత కవిత

## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని వినతి

**హైదరాబాద్, మే 26 :** ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు.వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు తదితర సమస్యలపై బాధితులతో కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట పడతామని కవిత చెప్పారు.



## ఒడిషాలో విషాదకర ఘటన

**సెప్టిక్ ట్యాంక్ కూలి ఆరుగురు కూలీల మృతి**

**భువనేశ్వర్, మే 26 :** ఒడిశాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కళహండి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగిన ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. ఊపిరాడకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కళహండి జిల్లాలోని గౌద కర్లాంకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో సెంట్రింగ్ తీయడానికి మేస్త్రి దిగాడు. సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి సెంట్రింగ్ తీస్తున్న సమయంలో అది కూలిపోయింది. దీంతో మేస్త్రి అందులో చిక్కుకుపోయాడు. మేస్త్రిని కాపాడేందుకు మరో ఐదుగురు సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగారు. లోపలికి దిగిన ఆ ఐదుగురు కూడా ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. గ్రామస్థులు వెంటనే స్పందించి మొత్తం ఆరుగురిని వెలికి తీశారు. హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తరలించే సమయానికే వారు ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. చనిపోయిన వారిలో ముగ్గురు మేస్త్రిలు, ఒక కార్మికుడు, ఇంటి యజమాని, అతడి కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.



## విదేశీయులు కీవ్‌ను వీడి వెళ్లండి

**రష్యా హెచ్చరికలు జారీ**

**రష్యా :** రష్యా–ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇటీవల ఉక్రెయిన్‌పై శక్తిమంతమైన హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి 'ఒరెష్నిక్' సహా పలు క్షిపణులు, వందల డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా.. రాజధాని నగరం కీవ్‌పై మున్ముందు భారీ దాడులు ఉంటాయని సంకేతాలు ఇచ్చింది. అధ్యక్షుడు జెలెన్‌స్కీ విధాన నిర్ణయాల్లో కీలకమైన భవనాలు, రక్షణరంగ పరిశ్రమలు, కమాండ్ సెంటర్లు, డ్రోన్ తయారీ కేంద్రాలు లక్ష్యంగా దాడులు ఉధృతం చేస్తామని హెచ్చరించింది. వెంటనే విదేశీ దౌత్యవేత్తలు, పౌరులు నగరాన్ని వీడాలని రష్యా తన హెచ్చరికల్లో పేర్కొంది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని దాడులకు అవకాశం ఉన్నందున కీవ్‌లోని అమెరికా దౌత్య సిబ్బందిని ఖాళీ చేయించాలని రూబియోకు లావ్రోవ్ సూచించారు. "దౌత్యవేత్తలు, పలు అంతర్జాతీయ సంస్థల సిబ్బంది, విదేశీయులు సాధ్యమైనంత త్వరగా కీవ్‌ను వీడండి. మిలిటరీ, పరిపాలనా భవనాలకు సాధారణ పౌరులు దూరంగా ఉండాలి" అని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ తన ప్రకటనలో పేర్కొంది. అయితే రష్యా ఈ తరహా ప్రకటన చేయడం ఇదే తొలిసారి కాదు. తమ రెడ్ స్క్వేర్ వద్ద మిలిటరీ పరేడ్‌కు ఏవైనా అంతరాయాలు కలిగించాలని యత్నిస్తే.. కీవ్‌పై భారీ దాడులు ఉంటాయని మే నెల ప్రారంభంలోనూ పుతిన్ ప్రభుత్వం హెచ్చరించింది. ఇలాంటి బెదిరింపులకు తాము తలొగ్గబోమని ఉక్రెయిన్ ఆ ప్రకటనలను ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతోంది.



## అమెరికా ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను కూల్చేశాం : ఇరాన్

**వాషింగ్టన్ :** అమెరికాకు చెందిన ఎంక్యూ–9 రీపర్ డ్రోన్‌ను కూల్చివేసినట్లు ఇరాన్ వెల్లడించింది. తమ గగనతలంలోకి ప్రవేశించిన అమెరికా ఆర్‌క్యూ–4 డ్రోన్, ఫీ–35 యుద్ధ విమానంపై కూడా కాల్పులు జరిపినట్లు తెలిపింది. టెహ్రాన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా తీవ్రమైన దాడులు చేసిన నేపథ్యంలో ఈ తరహాలో తిప్పికొట్టినట్లు పేర్కొంది. అమెరికా చేసే ఏ కాల్పుల విరమణ ఉల్లంఘనకైనా ప్రతీకారం తీర్చుకునే చట్టబద్ధమైన హక్కు తమకు ఉందని ఐఆర్‌జీసీ వెల్లడించింది. ట్రంప్ సైనిక చర్యను తిరిగి ప్రారంభిస్తే.. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలు, సైనిక బలగాలపై మరిన్ని ఆశ్చర్యకరమైన దాడులు చేస్తామని హెచ్చరించింది. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. శాంతి ఒప్పందంపై చర్చలు జరుగుతుండగా.. అమెరికా దాడులు చేయడాన్ని ఏ మాత్రం సహించబోమని అన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని.. ఇకపై పశ్చిమాసియాలో అమెరికా బేస్‌లకు ఎక్కడా సురక్షిత ప్రదేశం ఉండదని హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయెల్‌లను నాశనం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. తన తండ్రి, ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతుల్లా ఖమేనీ మరణం తర్వాత కూడా తాము ఏమాత్రం వెనక్కి తగ్గకుండా దేశం కోసం పోరాడుతున్నామని పేర్కొన్నారు. ఇరాన్‌పై తాము ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదని.. ఆత్మరక్షణ కోసమే దాడులు చేశామని అమెరికా అధికారులు పేర్కొన్నారు. సముద్రంలో మందుపాతరలు పరిచేందుకు యత్నిస్తున్న బోట్లను, ఇరాన్ క్షిపణి ప్రయోగ లాంచ్‌ప్యాడ్లను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని తెలిపారు. తమ దాడిలో బందర్ అబ్బాస్ పోర్టులోని నేవీ బేస్ కూడా ధ్వంసమైనట్లు వెల్లడించారు.

# శుద్ధి యురేనియం అప్పగించాల్సిందే

**ఇరాన్‌తో చర్చలపై తాజాగా ట్రంప్ వెల్లడి**



**వాషింగ్టన్, మే 26 :** అమెరికా–ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు. అధిక శుద్ధి చేసిన యురేనియం ద్వారా అణ్వాయుధాల తయారీ సాధ్యమవుతుందని, అందుకే దీనిపై కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడేందుకు అవసరమైతే మరింత కఠిన నిర్ణయాలు తీసుకుంటామని కూడా చెప్పారు . కాగా, తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. తాము అణ్వాయుధం కోసం వెంపర్లాడడం లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఇరాన్ శుద్ధి చేసిన ఆ యురేనియాన్ని అమెరికాకు అప్పగించాలని లేకపోతే నాశనం చేయాలని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. శుద్ధి చేసిన యురేనియంను నిర్వీర్యం చేసేందుకు అమెరికాకు అప్పగించాలి. లేకపోతే అటామిక్ ఎనర్జీ కమిషన్ లేక దాని సమానస్థాయి సంస్థ ఇరాన్‌తో సమన్వయం చేసుకొని.. ఒక ఆమోదయోగ్యమైన ప్రదేశంలో దానిని నాశనం చేయాలని ట్రంప్ రాసుకొచ్చారు. తన వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. 70కి పైగా హెజ్‌బొల్లా స్థావరాలను టా÷–గ్గ÷ట్ చేసింది. 10 కమాండ్ సెంటర్లు సహా ఆయుధ డిపోలను ధ్వంసం చేసినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది.

## ట్రంప్ 'అబ్రహం అకార్డ్స్' మెలిక..

**అడకత్తెరలో పాకిస్థాన్**



**వాషింగ్టన్ :** అమెరికా–ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహిస్తున్నామంటూ గొప్పలు చెబుతోన్న పాక్ పరిస్థితి ట్రంప్ ప్రతిపాదనతో ఇప్పుడు కుడితిలో పడిన ఎలుకలా మారింది. ఈ శాంతి ఒప్పందానికి 'అబ్రహం అకార్డ్స్' మెలికపెట్టిన అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్.. అందులోకి పాక్‌ను ఆహ్వానించారు. దీంతో మన దాయాది పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. పైగా ఇందుకు సంబంధించిన పోస్ట్‌లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ప్రస్తావించకపోవడం ఆ దేశానికి మరింత అవమానకరం. అసలేం జరిగిందంటే.. ఇరాన్‌తో శాంతి చర్చలకు సంబంధించిన ట్రంప్ తాజాగా తన ట్రూత్ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు. అరబ్ దేశాలు చారిత్రక అబ్రహం అకార్డ్స్‌లో తప్పనిసరిగా చేరాల్సిందేనని రాసుకొచ్చారు. "సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్థాన్, తుర్కియే, జోర్డాన్ దేశాలు తక్షణమే అబ్రహం అకార్డ్స్‌పై సంతకం చేయాలి. ఇందులో ఒకట్రెండు దేశాలు ఇందుకు అంగీకరించకపోవచ్చు. కానీ, చాలా దేశాలు సిద్ధంగానే ఉన్నాయి. పశ్చిమాసియాలో ఆర్థిక, సామాజిక పురోగతికి ఈ అకార్డ్స్ (ఒప్పందాలు) ఎంతగానో ఉపయోగపడతాయని ఇదివరకే రుజువైంది. చరిత్రలోనే కనీవిని ఎరుగని ఒప్పందాలు ఇవి. పశ్చిమాసియా ఐక్యత, బలాన్ని చాటిచెబుతాయి. దీనిపై సౌదీ, ఖతార్ తొలుత సంత కాలు చేయాలి. మిగతా దేశాలు కూడా వీటిని అనుసరిం చాలి. ఇరాన్ కూడా ఇందులో చేరితే అది చాలా గొప్ప విషయం అవుతుంది" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాసుకొచ్చా రు. ఈ సందర్భంగా ఆయా దేశాధినేతల పేర్లను అమెరికా అధ్యక్షుడు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, పాకిస్థాన్ విషయానికొచ్చే సరికి ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ పేరు కాకుండా.. ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ పేరును ప్రస్తా వించడం మరింత చర్చనీయాంశమైంది. పాక్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తొక్కిపెట్టి సైనిక పాలన సాగిస్తున్నారనే ప్రచారా నికి ట్రంప్ పోస్ట్‌తో బలం చేకూర్చినట్లయ్యింది. పశ్చిమాసి యాలో శాంతి, వాణిజ్యం, దౌత్య సంబంధాలను పెంపొందిం చాలనే లక్ష్యంతో 2020లో అబ్రహం అకార్డ్స్‌ను రూపొందిం చారు. ఇజ్రాయెల్‌ను గుర్తిస్తూ దాంతో దౌత్య సంబంధాలు బలోపేతం చేసుకునేలా అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఈ ఒప్పందాలపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్, సూడాన్, మొరాకో సంతకాలు చేశాయి. ఇప్పుడు దీన్ని మరిన్ని అరబ్ దేశాలకు విస్తరించాలని ట్రంప్ భావిస్తున్నారు. అయితే, గాజాపై ఇజ్రాయెల్ సైనిక చర్యను మెజార్టీ ముస్లిం దేశాలు తీవ్రంగా ఖండిస్తున్న నేపథ్యంలో.. అబ్రహం అకార్డ్స్‌లోకి ఆయా దేశాలు చేరుతాయా అనేది సందేహమే. ఇజ్రాయెల్‌తో సాధారణ దౌత్య సంబంధాలు నెరపలేమని ఇప్పటికే సౌదీ పలుమార్లు స్పష్టం చేసింది. పాకిస్థాన్ కూడా ఇజ్రాయెల్‌ను ఇంతవరకూ గుర్తించలేదు. 2020లో అబ్రహం అకార్డ్స్ రూపొందించినప్పుడే నాటి పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అమెరికా సంప్రదించింది. అయితే, నాడు అందులో చేరేందుకు ఇమ్రాన్ అంగీకరించలేదు. ఆ తర్వాత వచ్చిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఇజ్రాయెల్‌ను గుర్తించేందుకు ససేమిరా అన్నారు. ఇప్పుడు ఇరాన్‌తో అమెరికా శాంతిఒప్పందానికి ఇస్లామాబాద్ మధ్యవర్తిత్వం వహించడంతో ట్రంప్ మరోసారి ఈ అంశాన్ని తెర పైకి తెచ్చారు. ఈ ఒప్పందాలపై సంతకం చేస్తే.. పాక్ స్వదేశంలో రాజకీయంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. అందుకే, ట్రంప్ ఆహ్వానాన్ని ఆ దేశం తోసిపుచ్చింది. "అబ్రహం అకార్డ్స్‌పై పాక్ సంతకం చేయదు. అది మా ప్రాథమిక సిద్ధాంతాలకు విరుద్ధం. ఇది మాకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వెల్లడించారు.

## ఇరాన్‌పై అమెరికా భీకర దాడి

**చర్చల వేళ కీలక పరిణామం**



**ఇరాన్ :** నేడో, రేపో ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదరొచ్చని ప్రచారం జరుగుతున్న వేళ అమెరికా మరోసారి తన ఆయుధాలకు పని చెప్పింది. ఇరాన్‌లోని దక్షిణ ప్రాంతాలపై తీవ్రమైన దాడులు చేసింది. బందర్ అబ్బాస్ సహా పలు ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది. ఆత్మరక్షణ కోసమే తాము ఇరాన్ క్షిపణి ప్రయోగ లాంచ్‌ప్యాడ్లు, సముద్రంలో మందుపాతరలు పరిచే బోట్లను ధ్వంసం చేసినట్లు ప్రకటించింది. ఈ మేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి టిమోతీ హాకిన్స్ పేర్కొన్నారు. సముద్రంలో మందుపాతరలు పరిచేందుకు యత్నిస్తున్న బోట్లను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. తమ దేశానికి చెందిన రెండు విమాన వాహక నౌకలు, రెండు డజన్లకు పైగా యుద్ధ నౌకలకు తీరం వెంట ఉన్న ఇరాన్ క్షిపణి స్థావరాలు ముప్పుగా పరిణమించినట్లు వెల్లడించారు. తమ దాడిలో బందర్ అబ్బాస్ పోర్టులోని నేవీ బేస్ కూడా ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఇజ్రాయెల్ కూడా పాల్గొన్నట్లు సమాచారం. ఇరాన్ వైపు లర్క్ ద్వీపంలో కనీసం నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

**నేడు ఖతార్‌లో చర్చలు..**

యుద్ధం ముగింపుపై నేడు ఖతార్ రాజధాని దోహాలో ఇరాన్–అమెరికా దూతలు చర్చలు జరపనున్నారు. కొన్నాళ్లక్రితం ఇరాన్ తమ క్షిపణి ప్రయోగకేంద్రాలు, అండర్‌గ్రౌండ్ ఫెసిలిటీలను పునరుద్ధరించిందని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు తమ నాయకులకు వెల్లడించాయి. మొత్తం 33 మిస్సైల్ సైట్లలో 30 వరకు తిరిగి పనిచేయడం మొదలుపెట్టినట్లు గుర్తించాయి. దీంతోపాటు దేశవ్యాప్తంగా 70శాతం మొబైల్ మిస్సైల్ లాంచర్లను మోహరించినట్లు గుర్తించాయి. అమెరికాతో పరోక్ష చర్చల్లో భాగంగా పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ నేతృత్వంలోని ఇరాన్ బృందం సోమవారం ఖతార్‌కు వెళ్లింది. అక్కడ కీలక సంప్రదింపులు జరిపింది. ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి విలేకర్లతో మాట్లాడుతూ.. అమెరికాతో అత్యధిక అంశాలపై అవగాహన కుదిరిందన్నారు. అయితే చేయాల్సిన పని ఇంకొంత మిగిలేఉందని పేర్కొన్నారు. చర్చల్లో యుద్ధాన్ని పూర్తిగా (లెబనాన్‌లోనూ) ముగించడం పైనే తాము దృష్టిపెట్టినట్లు చెప్పారు. అణ్వస్త్రాల గురించి ప్రస్తుతం మాట్లాడటం లేదన్నారు. యుద్ధం ముగింపుపై అవగాహన ఒప్పందం కుదిరితే.. ఆపై 60 రోజుల వ్యవధిలో అణు సంబంధిత అంశాలపై చర్చలు జరుపుతామని చెప్పారు.



## మహాసిమెంట్ కార్మికుల ఆందోళన

**జీతాలు పెంచాలంటూ కర్మాగారం ముందు ధర్నా**

**అనకాపల్లి, మే 26 :** ఎన్నాళ్లు చేసిన అదే కూలి? అదే స్థాయి, తమ లాభమే కానీ కార్మికుల కష్టం పట్టదా? అంటూ కార్మికులు నిరసన చేపట్టారు. యల మంచిలి మండలంలోని ములకలపల్లిలో ఉన్న మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద మంగళవారం కార్మికులంతా తమ విధులను ఆపేసి యాజమాన్యం తీరును నిరసిస్తూ మెయిన్ గేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సంస్థలో వేరు వేరు కాంట్రాక్టర్ల ద్వారా దాదాపు 500 మంది పైగా రోజు వారి కూలితో పని చేస్తున్నారని కార్మికులు తెలిపారు. తామంతా సంస్థలో చేరి ఎన్ని సంత్సరాలయినా అదే స్థితిలో ఉన్నామని, చేరినప్పుడు ఉన్న కూలీనే ఇప్పటికీ ఇస్తున్నారు తప్ప ఏమాత్రం పెంచలేదని చెప్పారు. ఇప్పటివరకు సంస్థలో స్కిల్డ్ రూ. 703, సెమీ స్కిల్డ్ రూ. 560, అన్ స్కిల్డ్ రూ. 470 మాత్రమే ఇస్తూ ఎలాంటి వారంతాపు సెలవులు లేవు, అనారోగ్య సెలవులు లేవు, ఏరోజు వస్తే ఆరోజు మస్తరు పద్దతిలో నడుపుతున్నారని వివరించారు. ఈ కాంట్రాక్టు కార్మికులు ఏ స్థాయిలో చేరారో, మూడు, ఐదు, ఎనిమిది ఎన్ని సంవత్సరాలు గడిచినా అదే స్థాయిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంత్సరాలుగా ఎలాంటి కూలి పెంపు లేకుండా ఇటీవల రోజుకి రూ. 9 పెంచుతూ, ఇది జూన్ నెల నుంచి అమలవుతుందని యాజమాన్యం ప్రకటిం చిందని తెలిపారు. ఈ పద్ధతి నచ్చని కార్మికులు తమ విధులు బహిష్కరించి ఉదయం నుంచి మండుటెండలోనే నిరసనలు తెలుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారంతపు సెలవుతో కూడిన నెల వారి జీతం చెల్లించాలి. 2 సంవత్సరాలు దాటి పని చేస్తున్న వారిని తరువాత స్థాయికి పంపాలి. యూనియన్ ఏర్పాటుకి అవకాశం కల్పించాలని కార్మికులు కోరారు.

## శిరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

- ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ
- వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు

**న్యూఢిల్లీ, మే 26 :** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.



## వైట్‌హౌస్‌లో వాన్స్ ఒంటరి అయ్యారా..?

**వాషింగ్టన్:** వైట్ హౌస్‌లో మారుతున్న పరిస్థితుల కారణంగా కీలక విదేశాంగ విధాన నిర్ణయాలకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దూరంగా ఉంటున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో 2028లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే ప్రణాళికలను కూడా వాన్స్ వెనక్కి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తాను భవిష్యత్తు అధ్యక్ష అభ్యర్థిని కాదని, ప్రస్తుత ఉపాధ్యక్షుడినని వ్యాఖ్యానించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లైంది. అయితే 2028 అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం కొంతకాలంగా వాన్స్‌కు మార్కో రూబియోతో తెర వెనుక రహస్య పోటీ జరుగుతోందని మీడియా వర్గాలు వెల్లడించాయి. వాన్స్ తన నిర్ణయాలను మార్చుకోవడానికి అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసి గబ్బార్డ్ ఇటీవల క్యాబినెట్ నుంచి వైదొలగడం కూడా ప్రధాన కారణమని మీడియా కథనాలు వెల్లడించాయి. అమె పదవి నుంచి దిగిపోవడం వల్ల విదేశీ వ్యవహారాల విషయంలో వ్యూహాలను పంచుకోవడానికి అనుభవజ్ఞులైన అధికారులు లేకుండాపోయినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్‌తో యుద్ధం విషయంలోనూ వాన్స్ ట్రంప్ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నట్లు.. యుద్ధాన్ని ముగించాలని సూచిస్తున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. ఇరాన్‌పై యుద్ధం గురించి ఇటీవల వాన్స్ మాట్లాడుతూ.. అందరికీ అణ్వాయుధాలు కావాలనుకుంటే ప్రపంచం మొత్తం ప్రమాదంలో పడుతుందన్నారు. ఈ క్రమంలోనే విదేశాంగ నిర్ణయాలపై వాన్స్ అనుసరిస్తున్న విశ్లేషణాత్మక విధానాలపై ట్రంప్ అసహనంగా ఉన్నట్లు వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇరాన్ విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో ట్రంప్ ఆ దేశంపై దాడుల ప్రణాళికలను పంచుకుంటున్నట్లు పేర్కొన్నాయి.

## గాయకుడి కారులో 5 కేజీల హెరాయిన్ స్వాధీనం

**న్యూఢిల్లీ:** ప్రముఖ పంజాబ్ గాయకుడి కారులో 5 కేజీల డ్రగ్స్ లభ్యమవడం కలకలం సృష్టించింది. దీంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఓ అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా కేసులో దర్యాప్తు చేస్తుండగా పంజాబ్ గాయకుడు హర్‌బీర్ సోహల్ పేరు బయటకు వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో సోదాలు చేస్తుండగా అతడి కారులో 5.1 కిలోల హెరాయిన్, రూ. 1,50,000 లభ్యమయ్యాయన్నారు. ఆస్ట్రేలియా, కెనడాలకు చెందిన హ్యాండ్లర్లు నడుపుతున్న డ్రగ్స్ సరఫరా రాకెట్‌లో అతడు సరఫరాదారుగా ఉన్నట్లు పేర్కొన్నారు. 2022లోనూ ఓ దోపిడీ రాకెట్ కేసులో హర్‌బీర్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్‌ను అక్రమంగా సరఫరా చేస్తున్న అక్షయ్ కుమార్ (22) అనే వ్యక్తి వద్ద మార్చి 7న 301 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం ఈ రాకెట్‌తో సంబంధమున్న మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కెనడా, ఆస్ట్రేలియాలో ఉన్న జతిందర్ సింగ్ అలియాస్ గోల్డీ, గుర్జంత్ సింగ్ అలియాస్ జట్టా అనే వ్యక్తులు ఈ ముఠాను నడుపుతున్నట్లు గుర్తించామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామన్నారు.

# నష్టాల్లో ముగిసిన సూచీలు




**ముంబాయి :** దేశీయ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడం, అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన సూచీలు నష్టాల్లో కదలాడాయి. ఒక దశలో సెన్సెక్స్ 700 పాయింట్ల వరకు పతనమైంది. నేటి ట్రేడింగ్‌ను సూచీలు నష్టాలతోనే ప్రారంభించాయి. ఉదయం సెన్సెక్స్ 76,224 వద్ద మొదలైంది. చివరకు 479 పాయింట్లు నష్టంతో 76,009 వద్ద ముగిసింది. నిఫ్టీ 118 పాయింట్లు క్షీణించి, 23,913 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, టీఎంపీవీ, టెక్ మహీంద్రా, నెస్లే, ఎటర్నల్ షేర్లు రాణించాయి. అపోలో హాస్పిటల్స్, విప్రో, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, టీసీఎస్ షేర్లు నష్టపోయాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.73 వద్ద ముగిసింది. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కొలిక్కి వస్తుందన్న అంచనాల మధ్య క్రితం సెషన్‌లో సూచీలు రెండు వారాల గరిష్ఠాలకు చేరుకున్నాయి. అంతలోనే ఆ ఆశలకు అమెరికా దాడులు గండికొట్టాయి. దాంతో చమురు ధరలు పెరిగాయి. ఈ పరిణామాల నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు నేటితో ముగియడంతో మదుపర్లు కాస్త అప్రమత్తత పాటించారు. మరోవైపు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో కదలాడాయి.







## ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్..

### విదేశీ పర్యటనలపై ఆంక్షలు : మారుతీ సుజుకీ


చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ.. పొదుపు మంత్రం పాటించాలని, కార్పోరేట్ సంస్థలు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ ఆ దిశగా మంగళవారం పలు చర్యలను ప్రకటించింది. ఆన్ ఫీల్డ్‌లో పనిచేయాల్సిన అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ సదుపాయాన్ని కల్పించింది. వ్యాపార అవసరాలకు మాత్రమే విదేశీ పర్యటనలను పరిమితం చేయాలని నిర్ణయించింది. దేశీయంగా కూడా ప్రయాణాలను తగ్గించుకోవాలని, ఆన్‌లైన్ సమావేశాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించింది. ఈ మేరకు మారుతీ సుజుకీ ఎక్స్ వేదికగా పొదుపు చర్యలను ప్రకటించింది. "ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపునకు, పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ దీర్ఘకాలిక ప్రభావాన్ని తగ్గించేందుకు మేం ప్రాధాన్యం ఇచ్చాం. సంక్షోభం లేదా సాధారణ పరిస్థితులతో సంబంధం లేకుండా పెట్రోలియం ఉత్పత్తుల వాడకాన్ని, విదేశీ మారకద్రవ్య వ్యయాన్ని కనిష్ఠస్థాయికి తగ్గించేలా సమర్థవంతంగా వ్యాపారాన్ని నిర్వహించాలి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కంపెనీ అనుసరిస్తోన్న ప్రక్రియలను పునఃసమీక్షించడానికి ఇది సరైన సమయం అని భావిస్తున్నాం. దీనికి అనుగుణంగా కొన్ని నిర్ణయాలను ప్రకటించాం" అని మారుతీ సుజుకీ రాసుకొచ్చింది.



## ఏఐతో భారత్‌కు సవాల్ అదే..

### ఐబీఎం ఇండియా చీఫ్

భారతదేశంలో కృత్రిమ మేధ, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించడంపై ప్రముఖ టెక్ సంస్థ ఐబీఎం ఇండియా చీఫ్ సందీప్ పటేల్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఏఐలో అగ్రగామిగా నిలవాలంటే.. నైపుణ్యాభివృద్ధి, విధానాల విషయంలో ప్రభుత్వం, కంపెనీలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే, ఐటీ కంపెనీలు ఉద్యోగులకు తిరిగి శిక్షణ ఇవ్వడంపైనా దృష్టిపెట్టాలని అన్నారు. అన్ని రంగాల్లోకి ఏఐ శరవేగంగా దూసుకొస్తున్నప్పటికీ.. ఈ కొత్త టెక్నాలజీ భారత్‌కు సవాల్ కాదు.. లక్షల మంది ఉద్యోగులను కాపాడుకోవడమే అసలైన సవాల్ అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. "ఏఐ రేసులో భారత్ దేశానికి ఉన్న ప్రత్యేక ప్రయోజనం యువతే. దేశ జనాభాలో సగం కన్నా ఎక్కువమంది 30 ఏళ్లలోపు వారే. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ శ్రామిక శక్తిని నిర్మించడానికి ఇదొక గొప్ప అవకాశం. ఏఐ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యాలను అందిపుచ్చుకోకపోతే.. మానవ వనరులు అనే ప్రత్యేకత వల్ల ప్రయోజనం ఉండదు" అని పటేల్ హెచ్చరించారు. మరోవైపు, కృత్రిమ మేధ కారణంగా ఐటీ రంగంలో ఉద్యోగులు ఉపాధి కోల్పోతున్నారు. జనరేటివ్ ఏఐ టూల్స్ కోడ్ రాస్తున్నాయి, డేటాను విశ్లేషిస్తున్నాయి. ఎంట్రీ లెవెల్ సిబ్బంది చేసే పనులనూ చకచకా పూర్తి చేస్తున్నాయి. ఏఐతో పూర్తిగా ఉద్యోగాలు పోనప్పటికీ.. అది పని స్వరూపాన్ని మాత్రం మార్చనుంది. నియామకాల సమయంలో కంపెనీల ఎంపికలూ మారనున్న పరిస్థితుల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.




## అదానీ గ్రీన్ ఎనర్జీ రికార్డ్..

### 3.37 గిగావాట్ అవర్ ఎనర్జీ స్టోరేజ్

అదానీ గ్రీన్ ఎనర్జీ రికార్డు సృష్టించింది. గుజరాత్‌లోని ఖవ్‌డాలో 3.37 గిగావాట్ అవర్ బ్యాటరీ సామర్థ్యంతో ఎనర్జీ స్టోరేజ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది. దీంతో చైనా వెలుపల ఒకే చోట నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాటరీ స్టోరేజీ సిస్టమ్‌గా ఇది నిలిచింది. దీని ద్వారా దాదాపు 10 లక్షల ఇళ్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయొచ్చు. ఈ భారీ ప్రాజెక్టును కేవలం 10 నెలల్లోనే అదానీ గ్రీన్ ఎనర్జీ పూర్తి చేయడం విశేషం. ఇందులో భాగంగా 1.37 గిగావాట్ అవర్ కెపాసిటీని మార్చిలోనే కంపెనీ ప్రారంభించింది. మిగిలిన సామర్థ్యాన్ని జోడించి మొత్తం 3.37 గిగావాట్ అవర్ కెపాసిటీకి చేర్చింది. దీని ద్వారా దాదాపు 10 లక్షల ఇళ్లకు రోజంతా సరిపడా విద్యుత్‌ను ఎలాంటి అంతరాయం లేకుండా అందిస్తామని కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాగర్ అదానీ తెలిపారు. సౌర, పవన వ్యవస్థల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును నిల్వ ఉంచి, అవసరమైనప్పుడు వాడుకునేలా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ ప్రాజెక్టును నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా దేశ ఇంధన రంగానికి స్వావలంబన, సుస్థిరత లభిస్తుందని దీనివల్ల నాణ్యమైన, అందుబాటు ధరలో విద్యుత్ లభిస్తుందని వెల్లడించారు. విద్యుత్‌ను నిల్వ చేసేందుకు అధునాతన లిథియం అయాన్ బ్యాటరీలను అనుసంధానిస్తున్నట్లు ఆయన తెలిపారు.




## ఫైనల్‌కు దూసుకెళ్లిన బెంగళూరు

### రజత్ పాటీదార్ మెరుపు బ్యాటింగ్

**ధర్మశాల:** ఐపీఎల్ 2026లో రాయల్స్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. క్వాలిఫయర్-1లో గుజరాత్ టైటాన్స్‌ను ఆ జట్టు 92 పరుగుల తేడాతో చిత్తుచేసింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది. బెంగళూరు కెప్టెన్ రజత్ పాటీదార్ విశ్వరూపం ప్రదర్శించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ 19.3 ఓవర్లలో 162 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో రాహుల్ తెవాతియా (68; 43 బంతుల్లో, 8 ఫోర్లు 4 సిక్సలు) టాప్ స్కోరర్. జోస్ బట్లర్ (29) ఫర్వాలేదనిపించాడు. సాయి సుదర్శన్ (14), శుభ్‌మన్ గిల్ (2), నిశాంత్ సింధు (5), వాషింగ్టన్ సుందర్ (8) బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో జాకబ్ డఫీ 3, భువనేశ్వర్ కుమార్, రసిఖ్ సలామ్ దార్, కృనాల్ పాండ్య తలో 2, హేజిల్‌వుడ్ ఒక వికెట్ తీశారు. అంతకు ముందు ఆర్సీబీ బ్యాటర్లలో రజత్ పాటీదార్ (93, 33 బంతుల్లో, 5 ఫోర్లు, 9 సిక్సలు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లీ (43; 25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), కృనాల్ పాండ్య (43; 28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలు) రాణించారు. వెంకటేశ్ అయ్యర్ (19), టిమ్ డేవిడ్ (4) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. జితేశ్ శర్మ 15 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో కగిసో రబాడా, జాసన్ హోల్డర్ చెరో 2, ప్రసిద్ధ్ కృష్ణ 1 వికెట్ తీసుకున్నారు.

## నేడు ఎలిమినేటర్ మ్యాచ్

### రాజస్తాన్ రాయల్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ పోరు




**న్యూ చండీగఢ్:** ఐపీఎల్ గత సీజన్‌లో పేలవ ప్రదర్శన కనబర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి పదునైన ఆటతో మళ్లీ 'ప్లే ఆఫ్స్'కు చేరింది. ఇప్పుడు ఈ అవకాశాన్ని వాడుకుంటూ మరింత ముందుకు వెళ్లాలని, మరోసారి విజేతగా నిలవాలని పట్టుదలగా ఉంది. ఈ క్రమంలో ముందుగా 'నాకౌట్' మ్యాచ్‌కు జట్టు సిద్ధమైంది. నేడు జరిగే 'ఎలిమినేటర్' పోరులో మరో మాజీ చాంపియన్ రాజస్తాన్ రాయల్స్‌తో హైదరాబాద్ తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో నెగ్గిన జట్టు క్వాలిఫయర్--2కు అర్హత సాధించనుండగా... ఓడిన టీమ్ లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది. కమిన్స్ నాయకత్వంలోని సన్‌రైజర్స్‌లీగ్ దశలో 9 విజయాలతో మూడో స్థానంలో నిలవగా... రియన్ పరాగ్ కెప్టేన్సీలో 8 విజయాలు సాధించిన రాజస్తాన్ నాలుగో స్థానంతో ముగించింది. అయితే ఇరు జట్ల మధ్య తాజా సీజన్‌లో జరిగిన రెండు మ్యాచ్‌లలో గెలిచి హైదరాబాద్ 2--0తో పైచేయి సాధించింది. మానసికంగా ఇది రైజర్స్‌కు ఉత్సాహానిచ్చే అంశం. విధ్వంస బ్యాటింగ్ ప్రదర్శనకు చిరునామాగా నిలుస్తూ క్లాసెన్ (606 పరుగులు), ఇషాన్ కిషన్ (569), అభిషేక్ శర్మ (563), హెడ్ (393) సీజన్‌ను శాసించారు. ఈ టాప్--4 బ్యాటర్లను నిలువరించగలిగితేనే రాజస్తాన్‌కు మ్యాచ్‌లో కనీస అవకాశం ఉంటుంది. చక్కటి బౌలింగ్‌తో మలింగ (19 వికెట్లు), సాకిబ్ (15) ప్రత్యర్థులను కట్టడి చేస్తున్నారు. మరోవైపు రాజస్తాన్ ప్రధానంగా వైభవ్ సూర్యవంశీ (583), యశస్వి జైస్వాల్ (397) ఇచ్చే ఆరంభంపై ఆధారపడుతోంది. ధ్రువ్ జురేల్ (458) కూడా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో ఆర్చర్ (21) ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చగలడు. బ్రిజేశ్ శర్మ (13), బర్గర్ (11) కూడా రాణించాల్సి ఉంది.



# విశ్వంభర విడుదల తేదీపై అస్పష్టత

## మెగా ఫ్యాన్స్‌లో గందరగోళం

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. మెగాస్టార్ అభిమానులను ఎక్కువగా కలవరపెడుతున్న విషయం మాత్రం 'విశ్వంభర' మూవీ గురించే. ఎందుకంటే ఈ ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే ప్రారంభమై, షూటింగ్ కూడా పూర్తయిన దశకు చేరుకున్నప్పటికీ.. ఇప్పటివరకు విడుదల తేదీపై స్పష్టత రాకపోవడం అభిమానుల్లో అనుమానాలు పెంచుతోంది. దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న 'విశ్వంభర' మెగాస్టార్ కెరీర్‌లో అత్యంత భారీ ఫాంటసీ చిత్రాల్లో ఒకటిగా రూపొందుతోంది. విజువల్
ఎఫెక్ట్స్, గ్రాండియర్ సెట్స్, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, సినిమా రిలీజ్ విషయంలో మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. మొదట ఈ సినిమాను సమ్మర్ రిలీజ్‌గా తీసుకురానున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఆ ప్లాన్ అమలు అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. సినిమా నుంచి పెద్దగా అప్‌డేట్లు కూడా లేకపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'విశ్వంభర' ఆలస్యానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని టాక్ వినిపిస్తోంది. ఫాంటసీ జానర్ కావడంతో సినిమాకు భారీ స్థాయిలో అవసరం పడుతోంది. ముఖ్యంగా ఫాంటసీ జానర్‌లో వస్తున్న 'విశ్వంభర' పై మొదటి నుంచే ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కానీ వరుసగా కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతుండటం, 'విశ్వంభర'పై మాత్రం నిశ్శబ్దం కొనసాగడం ఫ్యాన్స్‌లో కొంత అసంతృప్తి పెంచుతోంది.

# చాముండేశ్వరి ఆలయం సందర్శించిన రణ్‌వీర్

ఓ అవార్డుల వేడుకలో బాలీవుడ్ రణ్‌వీర్ సింగ్ 'కాంతార'లోని పంజుర్లి హావభావాలను ప్రదర్శించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇప్పటికే పశ్చాతాపం వ్యక్తం చేసిన ఆయన.. తాజాగా మైసూరులోని చాముండేశ్వరి దేవి ఆలయాన్ని మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. 'డాన్ 3' విషయంలో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంఎ÷-లాయీస్' (ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) తనపై బ్యాన్ విధించిన మరుసటి రోజు రణ్‌వీర్ ఈ ఆలయాన్ని సందర్శించడం గమనార్హం.







# ఎపిక్ నుంచి ప్రియసఖి సాంగ్ విడుదల

'జీవితాన్ని మార్చేశావే బుజ్జి నెమలి.. స్వర్గంలోతు చూపించావే పూల కడలి' అంటూ వైష్ణవీ చైతన్యపై పొగడ్తలు కురిపిస్తున్నారు హీరో ఆనంద్ దేవరకొండ. వీరిద్దరూ ప్రధానపాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్'. మిడిల్‌క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా నుంచి 'ప్రియసఖి..' అంటూ సాగే పాటను టీమ్ విడుదల చేసింది. సురేశ్ బానిశెట్టి లిరిక్స్ రాయగా.. కేఎస్ హరిశంకర్ ఆలపించారు.




## చెన్నై లవ్‌స్టోరీ నుంచి నిను వదలనే ..
# సెకండ్ సింగిల్ విడుదల

నిమిషమైనా నిను వదలనే.. అంటూ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ క్రియేట్ చేశారు మణిశర్మ. కిరణ్ అబ్బవరం ప్రధానపాత్రలో రవి నంబూరి దర్శకత్వంలో రానున్న చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. తాజాగా ఈసినిమా నుంచి సెకండ్ సింగిల్‌ను టీమ్ విడుదల చేసింది. 'నను నేను వదిలినా.. నిను వదలనే..' అంటూ సాగే లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. జావెద్ అలీ తన గాత్రంతో మరోస్థాయికి తీసుకెళ్లారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్న ఈ పాటను తీర్చిదిద్దారు. తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న యువ నటి శ్రీ గౌరి ప్రియ. వరుసగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన 'వదలనే' పాట లాంచ్ ఈవెంట్‌లో శ్రీ గౌరి ప్రియ చేసిన వ్యాఖ్యలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. ఈ పాటలోని లిరిక్స్‌ను ఎవరికి అంకితం చేస్తారని ప్రశ్నించగా, శ్రీ గౌరి ప్రియ సమాధానం ఇస్తూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైంది. నిజంగా చెప్పాలంటే మా అమ్మ నన్ను
వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు, నాకు తెలుసు. ఈ పాటలోని లైన్స్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను' అని చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు నిశ్శబ్దంగా మారిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా వైరల్ అవుతోంది. మూడేళ్ల క్రితం శ్రీ గౌరి ప్రియ తల్లి వసుంధర క్యాన్సర్ కారణంగా మరణించారు. తల్లితో తనకు చాలా ఆత్మీయ అనుబంధం ఉండేదని గౌరి ప్రియ పలు సందర్భాల్లో వెల్లడించింది. ఆమెను కేవలం తల్లిగానే కాకుండా ఒక మంచి స్నేహితురాలిగా భావించేదని చెప్పింది. తల్లి మరణంతో కొంతకాలం తీవ్ర మానసిక వేదనకు గురైన ఆమె, ఆ తర్వాత మళ్లీ తన కెరీర్‌పై దృష్టి పెట్టింది. హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు.




# ముదిరిన డాన్-3 వివాదం

### రణ్‌వీర్‌పై సినీ ఎంప్లాయిస్ నిషేధం

'ధురంధర్' రెండు భాగాలతో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుని కొన్ని రోజులుగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు రణ్‌వీర్. ఇప్పుడు ఆయన మరోసారి వార్తల్లో నిలిచారు. కొన్ని రోజులుగా చర్చనీయాంశమైన 'డాన్ 3' వివాదం ఇప్పుడు ముదిరింది. ఏకంగా ఈ అగ్ర హీరోపై బ్యాన్ విధించే పరిస్థితికి వచ్చింది. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ తర్వాత డాన్ పాత్రను పోషించాల్సిన రణ్‌వీర్‌పై 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) మూడేళ్ల పాటు నిషేధం విధించింది. దీంతో ఆయన హాట్ టాపిక్‌గా మారారు. 2023లో ఫర్హాన్ అక్తర్ ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్ హీరోగా 'డాన్ 3'ని అధికారికంగా ప్రకటించింది. అప్పుడే ప్రమోషనల్ వీడియోను విడుదల చేసి పెద్ద సంచలనం సృష్టించింది. అయితే సినిమా తీయడంలో కొంత ఆలస్యం కావడం.. స్క్రిప్ట్‌లో సమస్యలు తలెత్తడంతో రణ్‌వీర్

ఈ చిత్రం నుంచి వైదొలిగినట్లు వార్తలు వచ్చాయి. రణ్‌వీర్ తన డాన్ పాత్రను మరింత డార్క్, హింసాత్మకంగా చూపించాలని కోరుకున్నట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి.

# బుచ్చిబాబు కోసం పెద్దిలో నటించా: దివ్యేందు



'పెద్ది' డైరెక్టర్ బుచ్చిబాబుపై ప్రశంసలు కురిపించారు బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ. ఆయన కోసమైనా 'పెద్ది' చేయాలని అనుకున్నట్లు చెప్పారు. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన చిత్రం 'పెద్ది'. ఇందులో దివ్యేందు శర్మ కీలక పాత్రలో నటించారు. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచారంలో భాగంగా దివ్యేందు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఈ సినిమా అంగీకరించడానికి కారణం వెల్లడించారు. తాను ఉత్తరాఖండ్‌లో షూటింగ్‌లో ఉన్నప్పుడు ఈ చిత్ర బృందం నుంచి ఫోన్ వచ్చింది. వీలున్నప్పుడు వస్తాను అని చెప్పా. తర్వాత 'మిమ్మల్ని కలవాలి' అని బుచ్చిబాబు చాలా మెసేజ్‌లు పెట్టారు. దీంతో నేను ఆ షూట్ మధ్యలోనే ఆపేసి ఎంతోసేపు ప్రయాణించి చాలా కష్టపడి అక్కడినుంచి ఇక్కడికి వచ్చాను. బుచ్చిబాబును చూసి ఆశ్చర్యపోయాను. ఎంతో ప్రేమతో వ్యవహరించారు. కళకు ఎంత గౌరవం ఇస్తారో చూశాను. నా పాత్రను వివరించేటప్పుడే నిర్ణయించుకున్నా. ఈ సినిమా ఎలా ఉన్నా బుచ్చిబాబు కోసం చేయాలి అని. వెంటనే ఓకే చేశా. ఆయన నన్ను అంత ప్రభావితం చేశారు' అని దివ్యేందు తెలిపారు. ఇక పెద్ది కథ గురించి మాట్లాడుతూ..'స్టోరీ చూసి షాక్ అయ్యాను. ఎంత గొప్పగా రాశారో అనుకున్నా. ఎన్నో ట్విస్ట్‌లు, గొప్ప గొప్ప పాత్రలు ఉన్నాయి. గుర్తింపు కోసం ఎంత యుద్ధమైనా చేయొచ్చని ఈ సినిమా చూశాక అర్థం అవుతుంది. 'పెద్ది' తన గుర్తింపు కోసం ఎంతో పోరాడతాడు. ఆ అంశం నాకు చాలా నచ్చిందని చెప్పారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.